# ప్రతిపక్షం

www.prathipaksham.in

ఆదివారం 12.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 202 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu




ముగిసిన రెండో రోజు ఆట: విండీస్ 140/4 12

# సర్కారు బడిలో ‘నాష్టా’

## తమిళనాడు తరహాలో సర్కారు పథకం



- వచ్చే యేడాది నుంచి అమలుకు నిర్ణయం
- సీఎం సూచనల మేరకు ప్రతిపాదనలు సిద్ధం
- యేటా రూ.400 నుంచి 500 కోట్లు ఖర్చు
- ఒక్కో విద్యార్థికి 8 నుంచి 11 రూపాయల వ్యయం
- పొంగల్, కిచిడీ, జీరా రైస్, ఉప్మా, బోండా వడ్డింపు
- ఎన్జీఓలకు. లేదా ఏజెన్సీలకు నిర్వహణా బాధ్యతలు
- నిర్వాహకులకు గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయం
- నాణ్యత లోపం ఉండకూడదని సీఎం ఆదేశాలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేయనుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై విద్యాశాఖ అధికారులకు సూచనలు చేశారు. దీంతో ఈ స్కీమ్ అమలు మీద అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో అందించే టిఫిన్స్ లిస్ట్‌ను సైతం రెడీ చేశారు. రాష్ట్రంలో 24,277 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 18 లక్షల మంది చదువుతున్నారు. ప్రస్తుతం ఆ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకంతోపాటు రాగి జావా అందిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తమిళనాడు రాష్ట్రం తరహాలో విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ కూడా అందించేలా ‘బ్రేక్ ఫాస్ట్’ పథకాన్ని అమలు చేయాలని రేవంత్ సర్కార్

..:: మిగతా 2లో



మంచిర్యాల జిల్లా మైలారం గ్రామ సమీపం నుండి నీటిని తరలించడానికి రెండు మార్గాలను పరిశీలిస్తున్నామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. అందులో మొదటిది పాత ప్రణాళిక ప్రకారం మైలారం నుండి ఎల్లంపల్లి రిజర్వాయర్ వరకు దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఒక లిఫ్ట్ అవసరం ఉంటుందని గుర్తించామన్నారు. రెండోది అదే పాయింట్ నుండి సుందిల్ల బ్యారేజ్ వరకు సుమారు 55 కిలోమీటర్ల దూరం వరద కాలువ ద్వారా నీటిని తరలించే అవకాశం ఉందన్నారు. రెండు మార్గాలు కుడా ఆర్థికంగా భారం కాకుండా తక్కువ ఖర్చుతో అయ్యేలా అధికారులు ప్రతిపాదించారన్నారు. రెండు మార్గాలకు సంబంధించిన డీపీఆర్ లను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

# ‘చేవెళ్ల-ప్రాణహిత’ను పునరుద్ధరిస్తాం

## తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజీ నిర్మిస్తాం.. త్వరితగతిన డీపీఆర్ లు సిద్ధం చేయాలి

- తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపల్లి ద్వారా చేవెళ్లకు నీరు
- రెండు మార్గాలను పరిశీలిస్తున్న నిపుణులు
- 50 కిలోమీటర్ల దూరంలో ఒక లిఫ్ట్ ఏర్పాటు
- త్వరలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది
- ప్రాజెక్టుల అవసరాలకు ఇక సోలార్ విద్యుత్
- నీటి పారుదల భూములలో సోలార్ ప్లాంట్లు
- దీంతో సర్కారుకు ఆర్థిక భారం తగ్గుతుంది
- వారం రోజులలో ప్రత్యేక సమీక్ష సమావేశం
- సమీక్షలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 11:** ‘చేవెళ్ల-ప్రాణహిత’ ప్రాజెక్టు పనులను పునరిద్ధరిస్తామని నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఇకపై నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలోని ప్రాజెక్టలకు సోలార్ విద్యుత్ అందిస్తామన్నారు. అందుకు అనుగుణంగా నీటి పారుదల శాఖ భూములలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. శనివారం ఆయన అంబేద్కర్ సచివాలయంలో ఇంజినీర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత ప్రతిపాదన ప్రకారం తుమ్మిడిహెట్టి నుండి ఎల్లంపల్లి ద్వారా చేవెళ్ల వరకు నీరు అందించే యోచన చేస్తున్నామని అన్నారు. తుమ్మిడిహెట్టి నుండి 71 కిలోమీటర్ల మేర దూరం ఉన్న కాల్వ పనులలో ఇప్పటికే 45 కిలోమీటర్ల దూరం పూర్తి అయ్యాయన్నారు.71 కిలోమీటర్

..:: మిగతా 2లో

# బీసీ కోటా కోసం సుప్రీంకోర్టుకు

## తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం.. 42 శాతం అమలు జరిగేలా బిగ్ ప్లాన్




- సీనియర్ కౌన్సిల్ తో బెంచ్ ముందు వాదనలు
- బీజేపీ, బీఆర్ఎస్ ను ఇరికించే వ్యూహం
- బీసీలకు కాంగ్రెస్సే అండ అని రుజువు చేసే యత్నం
- సీఎం, పీసీసీ చీఫ్, మంత్రి పొన్నం కీలక చర్చలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయం తెలిసిందే. బీసీల రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ జీఓను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపి వేస్తూ స్టే ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ‘ఒకే దెబ్బకు రెండు పిట్టలు’ అన్న విధంగా ముందుకు వెళ్లాలని

..:: మిగతా 2లో



# 16న తెలంగాణ కేబినెట్

- బీసీ రిజర్వేషన్ ముఖ్య ఎజెండా
- న్యాయ పోరాటానికే సర్కారు మొగ్గు
- హైకోర్టు తీర్పుపై చర్చ జరిగే అవకాశం
- ‘స్థానిక’ ఎన్నికల మీదా కీలక నిర్ణయం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల అంశం రోజుకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి స్పెషల్ జీఓలు తీసుకొచ్చి ఎన్నికలకు సిద్ధమైంది. అటు ఎన్నికల సంఘం సైతం షెడ్యూల్‌తో పాటు నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. అంతా ఎన్నికల మోడ్‌లోకి వెళ్లిన వేళ హైకోర్టు ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. రిజర్వేషన్లను నిలిపివేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. దీంతో హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం ఏ విధంగా ముందుగా సాగుతుందనే ఆసక్తి

..:: మిగతా 2లో

# ‘బనకచర్ల’పై పోరాటానికి సిద్ధం




- అవసరమైతే సుప్రీంకు వెళతాం
- కర్ణాటక, మహారాష్ట్ర తీరుతో ముప్పు
- తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుంది
- సీఎం రేవంత్ రెడ్డి తక్షణం మౌనం వీడాలి
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 11:** కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్ర నీటి హక్కులు పోతున్నాయని, గోదావరి, కృష్ణా నదులలో తెలంగాణకు నష్టమే మిగలుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేంద్రం, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..:: మిగతా 2లో

# విప్లవ జ్వాలల మల్లుపల్లి




- మననం చేసుకున్న ఆత్మీయులు
- 19వ వర్ధంతి సందర్భంగా నివాళి
- ‘స్థూపం’ ఏర్పాటుకు గ్రామస్థుల నిర్ణయం
- సంజీవ్, అప్సర్, కనకయ్య, జాన్సన్ స్మరణ
- వారి స్ఫూర్తితో ఉద్యమాలు నడవాలని ఆకాంక్ష

చిటుకుల మైసారెడ్డి

**ప్రతిపక్షం సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 11:** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామం మరోసారి విప్లవ జ్వాలలను మననం చేసుకుంది. కమ్యూనిస్టు ఉద్యమానికి జీవితాన్ని అంకితమిచ్చిన సీపీఐ (ఎంఎల్) జనశక్తి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లుపల్లి సంజీవ్ 19వ వర్ధంతిని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉద్యమ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, ఉద్యమ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి చేతులలో జెండాలతో, కన్నీళ్లతో సంజీవ్ స్థూపానికి నివాళులు అర్పించారు. అతని తల్లి బూదమ్మ అశ్రుతాంజలి ఘటించారు. కూతురు తండ్రి జ్ఞాపకాలను పంచుకున్నారు. తన తండ్రి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నడవాలని, ప్రజలే స్థూపం నిర్మించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని భావోద్వేగంతో విజ్ఞప్తి చేశారు.

**మల్లుపల్లి పల్లె – విప్లవాల పుట్టినిల్లు**

మల్లుపలి, ఒక చిన్న గ్రామం మాత్రమే కాదు. అది ఓ చరిత్ర. అది ఓ ఉద్యమం. ప్రజల విముక్తికి, ప్రజల హక్కుల సాధనకు, పీడన వ్యతిరేక సాయుధ పోరాటానికి ఇది ప్రేరణగా నిలిచిన ఓ భూమి. ఈ మట్టిలో పుట్టి, ఈ మట్టిలోనే విలీనమైన అమర వీరులు ప్రజా హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయులు. వారి త్యాగాలు

..:: మిగతా 2లో



### చైనాపై అదనంగా 100 శాతం సుంకాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అరుదైన ఖనిజాల ఎగుమతి మీద చైనా ఆంక్షలు విధించడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, తాజాగా చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.

11



### అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్ సస్పెన్షన్

సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌ను సస్పెండ్ చేశారు. దీంతో ఆ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌కు 80 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు.

11



### రైతుల కోసం ఖర్చుకు వెనకాడేది లేదు

దేశంలో రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనకాడేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర ఉందని అన్నారు. ‘ధన ధాన్య కృషి యోజన’ పథకాన్ని మోడీ శనివారం ప్రారంభించారు.

11



### ట్రంప్ గుండె వయస్సు 14 యేండ్లు తక్కువ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై శ్వేతసౌధం కీలక ప్రకటన విడుదల చేసింది. 79 యేండ్ల వయసులో కూడా ఆయన అత్యంత ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించింది.

11